*దోచుకోవలసింది దోచుకున్నా, అంతకంటే విలువైంది వదలేసిపోవడం యేమిటి? దోచుకోవడానిక్కూడా పనికిరాకపోతె ఆ 'విలువ' వుందనుకుంటున్న వాళ్ళకు అవమానకరంగా వుండదూ?*

**ఆ ఒక్క పూటకీ తను రాలేనని పనిమనిషి కబురు పెట్టిందనుకోండి, అనుకున్న మంచి సంబంధం కూతురికి తప్పిపోయిందని ఉత్తరం వచ్చినట్టు దిగాలుపడిపోతుంది పార్వతి.**

కాఫీ డికాక్షను దిగకపోయినా, పెరుగు తోడుకోకపోయినా, సినిమాకి టిక్కెట్టు దొరక్కపోయినా, మత్తుమందు యివ్వకుండా పిప్పిపన్ను తీసినట్టు గుండె బాదుకుంటుంది అరుంధతి.




ఇక వంటగ్యాసు కనక అయిపోయిందో 'లాభం లేదు. మీ ఆయుర్దాయం యింక అయిపోయినట్టే" అని మెడికల్ స్పెషలిషు తీర్పు యిచ్చినంతగా విలవిలలాడిపోతుంది పద్మావతి.

ఇలా దిగాలు పడిపోడాలకీ, గుండెబాదుకోడాలకీ, విలవిలలాడిపోడాలకీ, వీటికే వాళ్ళకి ఎక్కళ్ళేని టైమూ చాలదు. ఇంక యింట్లో పనులు ఎం చూసుకుంటారు చెప్పండి!

పార్వతి మొగుడు ఎంప్లాయిమెంటు ఆఫీసులో హెడ్ క్లర్కు. "ఒసే, ఎలాగో ఎనిమిది దాకా దేకించావు. అలాగే ఆ మెట్రిక్ కూడా అయిందనిపించు. ఏదో ఓ ఉద్యోగంలో తోయించేస్తాను. నా ద్వారా ఎన్నైనా చేయించుకోవచ్చు. లేపోతే ఇద్దరు పిల్లల్తో యీ కరువు రోజుల్లో కష్టం. 'ఏం, మాట్లాడవేమే!' అని ఒకప్పుడు పెళ్ళాంతో అని చూశాడు. 'పోనిద్దురూ మనం ఎలాగ చెడిపోయాం. పిల్లలైనా బాగుచేసుకుంటే అంతే చాలు' అని ఒక్క ముక్కలో కొట్టిపారేసింది. 'ఇంటి విషయం మీరేం దిగులుపెట్టుకోద్దు. అన్నీ నేను చూసుకుంటాను. ఆఫీసుని ఎలా కొల్లగొట్టి యిల్లు నింపుదామా అన్న ఒక్క ఆదర్శంతో మీరు పని చెయ్యండి చాలు' అని మొగుడుకి పూర్తి స్వేచ్ఛ ఇచ్చేసింది. ఇక పిల్లల విషయమా! చదువుకన్న లోకజ్ఞానం ముఖ్యంకదా! పెద్దమ్మాయి పన్నెండేళ్ళది. రెండుపూటలా వండి వార్చడం దానికి మప్పేసింది. ఆఖరిది కాఫీలు కలుపుతుంది. టిఫిన్లు చేస్తుంది. మధ్యనున్న మొగపిల్లలిద్దరూ ఇంటికి ఏం కావాలో చూసుకుంటారు. అయితే పార్వతి ఏం చేస్తుందంటారు? ఇంతమంది మీద ఇంటి అజమాయిషీ— అదేమంత సులవా! ఆ సంసారం అలాఒదిలి ఏడాదికి తొమ్మిది నెలలు పొరుగూరు పుట్టింటికి వెళ్ళి విశ్రాంతి తీసుకువస్తే గాని ఆమె మళ్ళీ మనిషి అవదు!

అరుంధతి మొగుడు జూనియర్ ఇంజినీరు. పాపం ఆవిడకెంతో సింపుల్‌గా ఉండాలనే ఉంటుంది. కాని మొగుడి హోదా విలబెట్టక కటుకున్న ఆడదానికి తప్పదు గదా! అందులోనే ఆమె అహరహం సతమతం అవుతూ ఉంటుంది. ఇంక ఆ ముగ్గురు ఆడపిల్లల్నీ చూసుకోడానికి తీరికేదీ? పోనీ పెళ్ళాం కుట్టుపని నేర్చుకుంటే కూతుళ్ళకి లాభంకదా అని మొదట్లో ఇంజినీరు ఓ కుట్టు టీచర్ని నియమించాడు. కుట్టు టీచరమ్మకి ఆపరేషనయి నెల దాటకపోయినా, ఇంట్లో గడవక ఒప్పుకుంది. రెండు వారాలు గడిచేయి. అరుంధతికి సూదిలో దారం ఎక్కించడం వచ్చిందో లేదో చెప్పలేం. ఆవిడకి చెప్ప లేక కుట్టు టీచరమ్మకి కడుపులో పోట్లు వచ్చేయి. ఆపరేషన్ కుట్లు తెగిపోయి మళ్ళీ ఆస్పత్రికి పరిగెత్తవలసి వచ్చింది.

అంధకార దేశంలో అటవీశాఖదే మరి అగ్రతాంబూలం. దానికి అధికారం పద్మావతి మొగుడిది. అతనికేం, అడవిలో చెట్లు ఎన్నుంటాయో అందరు ఆశ్రితులూ, అసిస్టెంట్లూ. ఇండియా నుంచి ట్రాన్స్‌ప్లాంట్ చేయబడిన బంగినపల్లి మామిడి అంట్లలా. అతని కొడుకు లిద్దరి పనీ అమెరికాలో మూడుపువ్వులూ. ఆరు కాయలుగా ఉంది ఇక డి. ఎఫ్. ఓ. గారికి రాత్రివేళయినా ఇన్ని గొలుసులు దిగేసుకుని తిరిగే పెళ్ళాన్ని చూస్తే కాలనాగులు ప్రాకే గంధపు మాను గుర్తొచ్చి కాస్త హడలు.

ఏ మాట కామాటే చెప్పుకోవాలి. వాళ్లా వాళ్ళ పతివ్రతా ధర్మాల ఆచరణా అంతే గాని; భర్తల్తో ప్రత్యక్షంగా పెద్దగా సంబంధం పెట్టుకుని ఎరగరు ఆ ముగ్గురు పుణ్యవతులూ. పాపంవారి భర్తలూ అంతే. ఏ ఒక్కదాని కోసమూ పెళ్ళాల మీద ఆధారపడరు. సద్దుబాటు విద్యలో వారు స్వయంసిద్ధులూ, సిద్ధహస్తులూ

మధ్యాహ్నం యిలా మూడూ అవుతుందో లేదో, ఇక పద్మావతికి కాలు నిలవదు. తక్కిన వాళ్ళిద్దర్నీ తీసుకు రమ్మని కారు పంపిస్తుంది. మొగుడు ఏ క్యాంపులోనో ఉంటే! కారు కుదరకపోతే మరుక్షణం రిక్షాలో పార్వతి యింటికి వెళ్ళే దాన్లో ఉంటుంది. అక్కడికి రమ్మని అప్పటికే అరుంధతికి కబురు చేరి ఉంటుంది. ఎక్కడో అక్కడ రోజుకి రెండు మూడు గంటల బాతాఖానీ వేసుకోకుంటే వాళ్ళ ముగ్గురికీ "అదోలా. చికాగ్గా" ఉంటుంది. ఇంతకీ వాళ్ళ కబుర్ల

## మంగళ రాత్రి

అనాది నుండీ
ఆదిత్యుడు
మత్తుకళ్ళ రాత్రిని పట్టుకోలేక
మండిపోతున్న
విఫల మనోరథుడు
ఆమె కొంగు అంచుల్ని
అందుకోబోతే చాలు
ఉభయ సంధ్యల్లో
నిప్పులు కురిపిస్తూ
నిష్క్రమిస్తుంది వేగంగా

రాత్రి ముగ్ధరూపం చూసి
సమ్మోహితమై పడిపోయిన
జీవజాలం
వెంటాడే కొంటె సూర్యుని
అడుగుల సవ్వడి వినిగానీ
మేలుకోదు మళ్ళీ

సజీవమందిరాల్లో
సహా మోగే గుండె గంటల
చివరి మోతలో
ప్రత్యక్షమయ్యే మృత్యుదేవి
దివ్య మంగళ రూపాన్ని చూసి
మరి ఏ రూపాన్నీ
ఇష్టపడని జీవజాలం
ఇక ఎప్పుడూ మేలుకోదు.

—కొత్తపల్లి
సత్య శ్రీమన్నారాయణ

అంతా సొంత దబ్బా అనుకునేరు. వాళ్ళ వేదన "ఎప్పటికీ పైకి రాలేకపోతున్న." పాటి స్త్రీ గురించే. "కేవలం రెండే రెండు చీరల్తో ఎలా గడుపుతున్నారబ్బా వీళ్లు!" "నూతిలో కప్పల్లాగ రోజు రోజంతా యింట్లో ఎలా ఉండి పోగలదు బాబూ. యీ మూర్ఖపు ఆడజాతి!" "ఎంత సేపూ మొగుడో. పిల్లలో అని చస్తారేం, అది తప్ప ఆడదానికి వేరే ప్రపంచం లేనట్టు!" ఇలా సాగుతుంది వాళ్ళనోటి వ్యవసాయం.

ఆర్థిక పరిస్థితుల్లో ఎంతో హెచ్చు తగ్గులున్నా. వాళ్ళు ముగ్గురూ ఇంతగా కలిసి పోయారంటే దానికి కారణం వాళ్ళ కులం ఒకటే. అంతకంటే ముఖ్య కారణం ఆ హిందీ రాష్ట్రంలో తెలుగు కుటుంబాలు కేవలం వాళ్ళవి మూడు మాత్రమే.

వాళ్ళబ్బాయికి ఎల్డీసిగా కలెక్టరాఫీసులో మొదటి పోస్టింగ్ అవటంతో ఆ ఊరు వచ్చిన మరో తెలుగు ప్రాణి సుందరమ్మ. వాళ్ళతో కలవడానికి ఆవిడకి పైరెండు



# జోకాభిరామాయణం

## పేరాశ పక్షి

షాపులో కుర్రాడు ఖాతాదారుతో ఘర్షణ పడడం గమనించి, యజమాని రివ్వున వాలి వాళ్ళని విడదీసి, ఆ తర్వాత షాపు కుర్రాణ్ణి మందలించాడు. ఆ తర్వాత "ఆయన మన ఖాతాదారుడు. పైగా మంచివారు. ఆయన ఎప్పుడూ తిరుగులేని సత్యమే మాట్లాడతారు. ఇంతకీ ఎందుకొచ్చింది గొడవ?" అని అడిగాడు యజమాని.

షాపులో కుర్రాడు రోషం తగ్గించుకుని "మీ యజమాని ఈ వూళ్ళో కల్లా గొప్ప పేరాశ పక్షి అన్నాడండీ" అని చెప్పాడు తాపీగా.

★

## నిరుత్సాహం

పళ్ళు పీకించుకోడానికి వెళుతూ డాక్టర్ గారు చూడాలని అందమైన అండర్ వేర్ ధరించి వెళ్ళే యువతికి ఎదురయ్యేది.

★

ఒకావిడ కొత్తగా కారు డ్రైవింగ్ నేర్చుకుంది. ఆమె కారులో వెళ్తుంటే టెలిఫోన్ స్తంభాలు ఎక్కుతూ కొందరు కన్పించారు. ఆమె విస్తుపోయింది. "మరీ చోద్యంగాని కొంచెం పక్కకి తప్పుకుంటే చాలదూ. మరీ అంతలా స్తంభాలు ఎక్కాలా" అని భర్తతో కామెంట్ చేసింది.

★

మంచి వాగ్ధాటిగలవాడు అందమైన అమ్మాయిని చేతులతో పనిలేకుండానే వర్ణించగలడు.

---

బలీయమైన కారణాలు చాలుగాని. అగాధాల్లాంటి అంతరాలు కూడా లేకపోలేదు. వాళ్ళలో ఏ ఒకరిలా నెల అయ్యేసరికి ఏదో ఓ విధంగా ఫోర్ఫిగర్స్ శాలరీ అందజేసే మొగుడు ఈవిడకిలేడు. అసలు మొగుడే లేడు. ఇరవై రెండేళ్ళ కిందటున్నాడే లేడు. ఒకటి రెండేళ్ల ఏం సంసార సుఖం అనుభవించిందో, అంతే. తలచెడి. పుట్టింటి వాళ్ళంతా బుగ్గి అయిపోగా. నెలల కొడుకుతో మళ్ళీ అత్తారింటికే చేరవలసి వచ్చింది. అక్కడ యింటెడు చాకిరీ తనదే. పైగా ఎప్పుడూ సాదింపులూ దెప్పేటూ. ఈ నాటికి. తన నలభయ్యో పడి దాటేక గదా తన కొడుక్కో ఉద్యోగం. చిన్నదో చితకదో వేరే ఓ ఇల్లూను అయినా వాళ్ళలా కూచుని కబుర్లు చెప్పడానికి సుందరమ్మకెలా కుదురుతుంది అప్పుడు. ఇష్టం లేని చాకిరీ, ఇప్పుడు ఇష్టం ఉన్నచాకిరీ, అంతే తేడా. కొడుకు ఏ వేళకి యింటి కొస్తాడో. వాడికి ఎన్ని అమరుస్తే అవుతుంది? అన్నిటినీ మించి. వాడినో ఇంటివాడ్ని చేసే బాధ్యత తనకి అన్నిటికన్నా మించినదికదా.

ఆ త్రయానికి దూరం దూరంగా మొదట్లో ఉన్నా నెలలు గడిచిన కొద్దీ ఆ ఊరుగాని ఊళ్లో మన వాళ్ళు అనే వాళ్ళ ఆకర్షణకి గురి కాక తప్పలేదు సుందరమ్మకి. ఈమె వచ్చేదాకా వాళ్ళు ముగ్గురూ గుసగుసలాడినా, నలుగురూ కలుసుకునాక ఒకటిగానే మసలుకునేవారు. తనకి రానిపనీ, చేతకానిపనీ, అంటూ లేదు గనక ఇంటికి ప్రతి రోజూ ఎందుకు కారు పంపించేవారో సూక్ష్మగ్రాహి. ఆమెకొకరు చెప్పక్కర్లేదు. ఈమెని ఎందుకు రప్పిస్తున్నారో అవతలి వర్గానికి మాత్రం తెలీదనా? ఈ సుందరమ్మే కనక లేకపోతే ఈ మారుమూల రాష్ట్రంలో యింతగా కరకర్లాడుతూ కొయ్య చేగోడీలు ఎవరు నలిపి పెడతారు. యింతగా నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా పూత రేకులు ఎవరు చుట్టిపెడతారు?


ఆ నరకం నుంచి విడుదలై కొడుకుతో యీ వూరు వచ్చేక. స్వేచ్ఛగా ఆలోచించే, ఆచరించే అవకాశం లభించేక. సుందరమ్మకి ఆ కొద్ది నెలల్లోనే ఎన్నో కొత్త విషయాలు తెలిసినట్టయింది. అందులో తన కొడుకు కేవలం కొడుకులా ఉండడు. స్నేహితుడిలా ఎన్నో విషయాలు—ముఖ్యంగా వాళ్ళ ఆఫీసులో వివిధ శాఖలుగా విస్తరిస్తున్న కరప్షన్ గురించి- ఏరోజు కారోజు ఆమెతో చెబుతూ ఉంటాడు. అలా కలిగిన చైతన్యంతో ఆమెకి అప్పుడప్పుడు అనిపించకపోదు. 'ఆ యూనిట్ తనని వేరుగా చూడ్డం లేదు గదా?' అని. 'చూస్తే ఏం. ఇన్నాళ్ళకి కదా యీ మాత్రమైనా ఆదరణ నాకు లభించింది?' అని సరిపెట్టుకునేది. అయితే హఠాత్తుగా జరిగిన ఓ సంఘటనతో ఆమె అభిప్రాయాలన్నీ గాలికి కొట్టుకుపోయాయి!

మరేం లేదు. జరిగింది ఇదీ :

ఓ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు గారింట్లో బర్త్ డే పార్టీ అయితే పిలుపులకి వచ్చినావిడ వీళ్ళ ముగ్గురితో పాటు సుందరమ్మనీ ఆహ్వానించింది. ఒంటెడు నగలూ పెట్టుకుని గంటల కొద్దీ ముస్తాబై వాళ్ళు తయారవుతూంటే నుదుటిమీదికి ఎప్పుడో దిగిన తెల్లని ముసుగుతో. దిష్టి చుక్కలా తనెందుకు రానంది. వాళ్ళు బతిమాలితే తప్పక వాళ్ళతోపాటు కార్లో కూచోవలసి వచ్చింది. తనవల్ల ఏదైనా పొరపాటు జరిగితే అంతవరకే.

పార్టీ అదీ బాగానే జరిగింది. పద్మావతికి బాగా హిందీ వచ్చు. ఆ మాటా, యీ మాటా యింటావిడ మాట్లాడుతూ ఓ పట్టాన వెళ్ళనిచ్చింది కాదు. అప్పటికి పార్టీకి వచ్చినవాళ్ళందరూ వెళ్ళిపోయారు. ఆఖర్న ఆ యిల్లు ఒదిలింది వీళ్ళే. కారు ఓ మైలు దూరంపాటు బాగానే నడిచింది. లోపలున్న మనుషులగోలకి హార్ట్ ఎటాక్ లాంటిది వచ్చిందోఏమో ఒక్కమూలుగు మూలిగిఆగిపోయింది. డ్రైవరు ఎంత బుజ్జగించినా, బెదిరించినా కదల్లేదు. ఆ రాత్రివేళ ఆ నిర్మానుష్య ప్రదేశంలో ఆగిపోయి మరి కదల్నని కూచుంది.

---




కవి గారి
కలం
'ఫలం' యిమ్మంటుంది
విప్లవ వీరుడి
ఖడ్గం
ఫలం 'యింద'ంటుంది ;
కవి అంటాడు :
ఖడ్గం- ప్రేరితం
కలం- ప్రేరకం అని ;
కాదు :
'గతి- కారకం'
అంటుంది తర్కం !!

ఈ. ఈ. గారిల్లు ఊరికి బాగా చివర-దూరం. అసలే అది బాగా వెనకబడిన ప్రాంతం. పేరుకి జిల్లా కేంద్రం గాని అంతకంటె మన గుజ్జంగి వలస కాస్త మెరుగు. ఇక కారు కదలదని తెలుసుకున్నాక డ్రైవరు అన్నాడు 'లోపల లాక్ చేసుకుని మీరంతా కూచోండి. ఈ. ఈ. గారింటికి పరుగెత్తుకువెళ్ళి యింటికి ఫోన్ చేయిస్తాను. అయ్యగారు ఏ జీపు అయినా పంపిస్తారు"

కొత్తిగా డ్రైవర్ గాడు సలహా ఇవ్వడం పద్మావతి భరించలేకపోయింది. "చాలా సంతోషించాం గాని నీ సలహాకి. కారు క్షేమంగా యిల్లు చేర్చే పూచీ నువ్వు చూసుకో. నలుగురం వున్నాం. ఈ ఖైదు భరిస్తూ యిందులో కూచుంటామా! దూర దూరంగా వున్నా వీధిలైట్లు వున్నాయి. కబుర్లు చెప్పుకుంటూ పోతాం. ఓ మైలు మాది కాదనుకుంటే కాలేజీ వచ్చేస్తుంది. అక్కడ ఏ "వెహికిలో" దొరక్కపోదు".

మిగిలిన ముగ్గురితో రోడ్డు అందుకుంది పద్మావతి.

డ్రైవర్ కారు లాక్ చేసి ఈ. ఈ. గారింటికి పరిగెత్తేడు.

పార్టీ బయలుదేరింది.

పది నిమిషాలపాటు నూటికి నూరుపాళ్ళ ఆ హిందీ యిలాతలం పదహారణాల ఆంధ్ర శబ్ద జాలంతో దద్దరిల్లి పోయింది.

అంతే. ఇవిగో మెరుపులు. అవిగో చినుకులు. ఏవీ యింతవరకూ వున్న మినుకు మినుకు దీపాలు? అంతేనా? పొదలమాటున పొంచివున్న అయిదారుగురు దొంగలగుంపు అదునుచూసి అటకాయించారు. ఉన్నదంతా ఊడ్చుకుని పుడాయించారు.

నోటికి మాటా, కళ్ళకి వెలుగూ తిరిగి వచ్చాయని పూర్తిగా నిర్ధారణ అయాక చూసుకుంటే ఆ ముగ్గురి ముత్తైదువులకీ మిగిలింది ఒకరి చేతికి ఓ వుంగరం, మరొకరి చేతికి వంకరపోయిన ఓ గాజూ, ఇంకొకరి మెడకి బిగువైన నల్లపూసల చెయినూ, మూడు నిమిషాల కాలంలో నూరు తులాల బంగారం దోపిడీదారుల చేతులు మారడం జరిగిపోయింది.

పాపం యింతగా దెబ్బ తిన్నారు కదా అని వరసగా రెండుసార్లు ఆ తర్వాతి రోజుల్లో సుందరమ్మ వెళ్ళినా యేదో సాకు చెప్పి పంపించేశారు గాని. వారి దర్శనం కాలేదు. అయినా అన్ని నెలల స్నేహంతో అంత దెబ్బతిన్న వాళ్ళని వోమారు పలకరించి వస్తేగాని ఆమెకి వుండబుద్ధి పుట్టలేదు ఈ సారి వెళ్ళేసరికి వాళ్ళ మాటల్లో వాళ్ళు మునిగి తేలుతున్నారు. గొంతుకలు తగ్గించి గుసగుసలాడుతున్నారు. తన పేరే వాళ్ళ మాటల్లో దొర్లినట్టై, గోడచాటున ఆగిపోయింది. సంపెంగ పొదమాటున నిలబడిపోయింది. "అయినా బోడిముండని పెట్టుకుని పేరంటం ఏమిటి చెప్పండి వదినగారూ!"

"బాగుంది వదినగారూ, ఆ మాట ముందే చెప్పలేకపోయారా!"

"తీరా మీరు రమ్మన్నాక నేను కాదంటే ఏం బాగుంటుందని తటపటాయించాను. నిజమే. తప్పే ఇప్పుడు లెంపలు వేసుకుంటున్నాను. మొదట్లో అలా ఊరుకున్నందుకు నాకేం తక్కువ శిక్ష పడిందిటండీ వదినగారూ?"

'ఇంతకీ చాతకానివాళ్ళ మన మొగాళ్ళని అనుకోవాలి. దొంగల్ని పట్టుకోడం మాట దేవుడెరుగు, పోలీసు స్టేషన్లో రిపోర్టు యివ్వడానికి లేదుట. అన్నీ లెక్కలడుగుతారుట. ఇదంతా ఎలా వచ్చిందనీ, ఇంత బంగారం ఎక్కణ్ణుంచి కొన్నారనీ ఆరా తీస్తారుట, బాగుందా వదినగారూ!"

"పద్ధతి అంత అన్యాయంగా అఘోరిస్తుంటే వీళ్ళేం చేస్తారు లెండి. ఇంతకీ కృతఘ్నురాలు యీ సుందరమ్మ ముండని అనుకోవాలి. మొహం ఎత్తలేక అది వచ్చినా మనం చూడలేకపోయాం అనుకోండి. ఆ సంగతి ఎరిగి. నాకు తెలీ కడుగుతాను వదినగారూ, మళ్ళీ మళ్ళీ రావొద్దూ!"

"అయ్యో వెర్రి వదిన గారు. యింకా పెరటి దారినే ఉన్నారు మీరు. తనకేం నష్టం జరిగిందని; ఎలా వెళ్ళింది అలా పువ్వులా యింటి కొచ్చింది. ఒంటిమీద ఏవైనా ఉండి వస్తే గదా, ఏ మొగాడయినా దోచుకోడానికి!"

ఈ ఆఖరి మాట చెవిలో పడ్డాక కూడా యిక అక్కడెందుకుండాలో సుందరమ్మకి బోధపడలేదు. పరుగు పరుగున ఎలా వెళ్ళింది అలా యింటి కొచ్చేసింది. అంతగా వాళ్లు తనని నిందించారని తెలిసినా సుందరమ్మలో యిప్పుడిప్పుడే ఉదయిస్తున్న వివేకం వాళ్ళని తప్పు పట్టడానికి ఒప్పుకోలేదు. ఇదేం భారత దేశం? ఇది రత్న గర్భా? ఇప్పుడు మాత్రం 'రండా గర్భ'. ఈ దేశంలోని అధికార్లే తిన్నగా వుంటే వీళ్ళ ఆడంగుల యింతగా కన్నూ మిన్నూ కానకుండా వుందురా! మొగాళ్ళ పెత్తనమే యింకా చలామణీ అవుతోంది గనక ముందు వాళ్ళకి రావాలి జ్ఞానం.

బోధపడిన మేరకి పోల్చుకుని ఆలోచిస్తే మరో విషయం సుందరమ్మని నిలదీసింది. ఇందాక పార్వతి ఏమంది. 'ఒంటి మీద ఏవైనా ఉండి వస్తే కదా, ఏ మొగాడయినా దోచుకోడానికి!' ఆ 'ఏవైనా' అన్న మాట మీద నిలబడిపోయింది ఆమె దృష్టి. అవును మరి. ఏక శిలా ఖండ పలయాల్లా పెంచు కొచ్చారు వాళ్ళు ముగ్గురూ శరీరాల్ని. బంగారం విలువ ఒకటే వాళ్ళకి తెలుసు. బంగారంలాంటి ఆడతనాన్ని చేజేతులా బూడిద చేసుకున్నామని వాళ్ళకి తెలిసే అవకాశంలేదు. కాని ఆ దొంగ గాడిదలకి? ఆ చిరు వెలుగుల్లో ఆ అమ్మలక్కల దిమ్మ చెక్కల లోహపు రొడుగు తప్ప మరేం కనబడలేదా? ఆ మెరుపుల్లో వాళ్ళు ముగ్గురూ కాక మరో ఆడది చిక్కకుండనే కనీస జ్ఞానం వాళ్ళకి లేకపోయిందా! ఏం చేస్తాం, ఎంత దొంగ వెధవలయినా వాళ్ళూ మొగాళ్ళే మరి!

